# శివ శక్తులు

వీరు కుర్మకులానికి చెందిన పూజారులు. వీరిలో ఉన్ని కంకణం మరియు ప్రత్తి కంకణం ధరించినవారుంటారు. వారి ఆరాధ్య దైవం "బీరప్ప" ఆరాధ్య దైవానికి వారు 2 సం॥ లేదా 3 సం॥ లేదా 5 సంవత్సరాలకొకసారి కల్యాణం చేస్తూవుంటారు. అప్పుడు ఈ శివశక్తులచేత వారం రోజులపాటు బీరప్ప కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తారు. వీటిలో కత్తులతో పొడుచుకోవటం, డోలు విన్యాసం, ప్రాణంతోవున్న మేకని గొంతుకొరికి చంపటం ఉంటాయి. చివరి రోజున బీరప్ప దేవుని వేషం ధరించి కులాన్ని దీవించి కురుమ కులంవారిచ్చిన సంభావన తీసుకొని వస్తారు. ఈ విధంగా చేయుటవల్ల వారి గొర్రెల మందలను మరియు వారి పిల్లపాపలను క్షేమం కలుగుతుందని విశ్వాసం.

ఈ బృందం 12, 16, 20 మందివరకు వుంటారు.

డోలు వాద్యాలు - 4

నపీర - 2 (నపీర)

తాళాలు - 2

శూలాలతో, కత్తులతో పొడుచుకునేవారు 6 లేక 8 మంది ఉంటారు.

నృత్యం చేసేవారందరికీ కాళ్లకిచిన్న గజ్జెలు, పిక్కలకు పెద్దగజ్జెలు, నడుముకి గంట, నడముకు గొంగళి, వీరగోల ఉంటాయి. కుడిచేతిలో ఉక్కుశూలం, ఎడమ చేతిలో వెండిశూలం ధరించి భుజాలపైన, నాభిపైన పొడుచుకుంటూ ఉంటారు.

ఈ విద్యను వంశపారంపర్యంగా నేర్చుకొంటున్నారు. కొలువులు లేనపుడు వ్యవసాయం చేసుకుంటారు. శివశక్తులు మనిషిలోని వీరత్వాన్ని పెంపొందించి తద్వారా పౌరులలో దేశభక్తిని పెంచి తన మాతృదేశరక్షణకై వీరోచితంగా పోరాడి అవసరమైన యెడల ప్రాణత్యాగమైనా చేయటకు సయితం సిద్ధపడునట్లుగా చేయుట ఈ నృత్యం యొక్క ముఖ్యోద్దేశంగా భావించబడుతోంది. ఈ బృందాలు ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలలో మొత్తం కలిపి 20 బృందాలు ఉన్నాయి.